చేయూతతో మహిళల జీవితాల్లో వెలుగు

గణపవరం: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా అమలు చేసిన పథకాలు వారి జీవితాలలో వెలుగులు నింపిందని, మహిళా పక్షపాత ప్రభుత్వానికి మహిళలంతా అండగా నిలవాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం గణపవరం మండలం పిప్పర గ్రామంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ చేయూత కార్యక్రమంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిప్పరలో సర్పంచ్ కాకర బేబీ అధ్యక్షతన జరిగిన సభలో రంగనాథరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చారని, దీంతో అన్ని వర్గాలకు చెందిన మహిళలకు న్యాయం జరిగిందన్నారు. మహిళలు స్వయంసమృద్ధి సాధించి కుటుంబ పోషణలో వారూ భాగస్వాములై, తమ ఆర్థిక పరిస్థితిని పెంచుకోగలిగారని అన్నారు. ఈ ఐదేళ్లలో ఎలాంటి సిఫార్సులు, అవినీతి లేకుండా, కుల, మత, పార్టీ వర్గాలకు అతీతంగా పారదర్శకంగా పాలన సాగిందని, ఇలాంటి సుపరిపాలనను ఆశీర్వదించి, మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు. గాంధీ కలలు గ్రామ స్వరాజ్యానికి ఊపిరి పోసి ప్రజల చెంతకు పరిపాలన తెచ్చామని, దీనివల్ల ప్రజల ఏ సమస్యఅయినా గ్రామ దాటి వెళ్లకుండానే పరిష్కారం అవుతుందన్నారు. సచివాలయ భవనాలు, ఆర్‌బీకేలు, ఆరోగ్యకేంద్రాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మనబడి నాడునేడు, జగనన్న కాలనీల ఏర్పాటుతో గ్రామాల రూపురేఖలే మార్చివేశామన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ డ్వాక్రా రుణాలు రద్దు చేస్తానని చంద్రబాబు మహిళలను నిలువునా మోసం చేశారని, జగన్ మాత్రం ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేశారని అన్నారు. ఐదేళ్ల పాలనలో మహిళా సాధికారతను ఆచరణలో చేసి చూపించిన ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌కు మహిళలందరూ అండగా ఉండాలన్నారు. అభివృద్ధి, సంక్షేమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రిపై పచ్చమీడియా అదేపనిగా దుష్ప్రచారం చేస్తుందని దీనిని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు చేయూత చెక్కులు పంపిణీ చేశారు. దాదాపు కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, వైస్ ఎంపీపీ నీతిపూడి వీరమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండు రాము, పార్టీ నాయకులు కాకర శ్యాంసన్, ఐఎస్‌రాజు, తెనాలి సునీల్, సర్పంచ్‌లు పాతంశెట్టి శ్రీను, మల్లపల్లి సురేష్, ఆదిమూలం శ్రీను, ముచ్చర్ల వేణు, నూకారపు సుధాకర్, దుళ్ల కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.



పిప్పరలో మాట్లాడుతున్న మాజీ మంత్రి రంగనాథరాజు, చిత్రంలో ఎమ్మెల్యే వాసుబాబు


పిప్పర గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు, చిత్రంలో మాజీ మంత్రి రంగనాథరాజు

మాధవరావు మృతికి సంతాపం


మాధవరావు మృతదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: గుండుగొలను గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ వగ్వాల వెంకట మాధవరావు(85) గుండె పోటుకు గురై ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ నెల 7వ తేదీ గురువారం తెల్లవారుజామున నిద్రిస్తుండగా ఆయన గుండెపోటుకు గురయ్యారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు.ఆయనకు భార్య, ఐదుగురు సంతానం. వారిలో ముగ్గురు కుమార్లు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన లేడన్న వార్తను ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. పదవులకే వన్నె తెచ్చిన వగ్వాల వెంకట మాధవరావు మృతి కొల్లేరు ప్రాంత ప్రజలకు తీరని లోటని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గుండుగొలనులోని ఇంటి వద్ద గల వగ్వాల మాధవరావు పార్థీవదేహాన్ని శనివారం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన వెంట ఉంగుటూరు నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు మామిళ్లపల్లి జయప్రకాష్ తదితరులు ఉన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం


శివాలయంలో వివిధ రకాల సేవలందించిన వారిని సత్కరిస్తున్న ఎంపీపీ తాతా రమ్య

పెదవేగి: పెదవేగి గ్రామంలోని పార్వతి సమేత పరమేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పెదవేగి ఎంపీపీ తాతా రమ్య కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న పురోహితులను, కోలాట కళాకారులను, ఆలయ కమిటీ మెంబర్లను, ఆలయంలో సేవలందిస్తున్న వారిని, భక్తులకు అల్పాహారం అందించిన దాత బొల్లికొండ గంగాధరరావు దంపతులను ఎంపీపీ సత్కరించారు. అనంతరం కల్యాణ మహోత్సవానికి వచ్చిన ఆడపడుచులకు మాజీ సర్పంచ్ తాతా సత్యనారాయణ ఆర్థిక సాయంతో పసుపు, కుంకుమ తాంబులాలను అందజేశారు.

క్లుప్తంగా

నేడు భీమడోలులో వైఎస్సార్ సీపీ మోటార్ బైక్ ర్యాలీ

భీమడోలు: ఉంగుటూరులో రెండోసారి వైఎస్సార్ సీపీ జెండా అత్యధిక మెజార్టీతో ఎగరాలన్న లక్ష్యంతో వైసీపీ శ్రేణులంతా సమష్టిగా నిర్వహిస్తున్న ఎన్నికల శంఖారావం భారీ మోటార్ బైక్ ర్యాలీ విజయవంతం చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు సుమారు 800 బైక్‌లతో భారీ ర్యాలీ మండలంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. ఈ ర్యాలీని కొల్లేరు గ్రామం చెట్టున్నపాడు పంచాయతీ శివారు మల్లవరంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రారంభించి ర్యాలీలో పాల్గొంటారు. అక్కడ నుంచి ర్యాలీ చెట్టున్నపాడు, ఆగడాలలంక, లక్ష్మీపురం, గుండుగొలను హైవే మీదుగా పోలసానిపల్లి నుంచి భీమడోలు చేరుకుంటుంది. భీమడోలు పురవీధుల్లో ర్యాలీ కొనసాగి, అక్కడ నుంచి కురెళ్లగూడెం, పూళ్ల నుంచి ఎంఎంపురం చేరుకుని ముగుస్తుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులంతా స్వచ్ఛందగా తరలి వస్తారని, మోటార్ బైక్ ర్యాలీతో మేము సిద్ధం-బూత్ సిద్ధం అనే నినాదాన్ని ప్రజల వద్దకు తీసుకుని వెళ్తామని మండల ఇన్‌చార్జి పుప్పాల కార్తీక్ శనివారం తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రెండో సారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని, అదే విధంగా ఎమ్మెల్యేగా వాసుబాబు, ఎంపీగా సునీల్ యాదవ్‌లను గెలిపించాలని కోరారు.

భీమవరం వెళ్లి పింఛన్ అందజేత


వృద్ధురాలికి పింఛన్ అందిస్తున్న దృశ్యం

పెదవేగి: గ్రామంలోనే కాక సుదూర ప్రాంతల్లో ఉన్నటువంటి వివిధ రకాల పింఛన్ లబ్ధిదారులకు వలంటీర్‌లు వెళ్లి పింఛన్ సొమ్ము అందిస్తున్న తీరు విమర్శకులను సైతం అబ్బుర పరుస్తుంది. పెదవేగి మండలం విజయరాయి గ్రామానికి చెందిన వెగేశ్న రామసీతమ్మ అనారోగ్య కారణంతో భీమవరంలో ఉంటుంది. విషయం తెలుసుకున్న విజయరాయి వలంటీర్ బి విజయ్‌కుమార్ శనివారం భీమవరం వెళ్లి ఫించన్ అందించాడు. వలంటీర్‌ను గ్రామ సర్పంచ్ గొట్టాపు కృష్ణావేణి, ఉపసర్పంచ్ లేగల శివ తదితరులు అభినందించారు.

వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

దెందులూరు: మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. శనివారం దెందులూరు, దోసపాడు, చల్లచింతలపూడి, జోగన్నపాలెం శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు చేశారు. ఆలయ అర్చకులు వివిధ రకాల పుష్పాలతో స్వామివార్లకు అలంకరణ చేశారు. వివిధ గ్రామాల నుంచి ప్రాచీన విశిష్టత ఉన్న చల్లచింతలపూడి, దోసపాడు శివాలయాలకు వచ్చి భక్తులు పూజలు నిర్వహించారు.

నేడు వడ్డిగూడెంలో చేయూత చెక్కుల పంపిణీ

పెదపాడు: మండలంలోని వడ్డిగూడెం గ్రామంలో చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జె.తేజరతన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని చెప్పారు. అనంతరం పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

ఆయుర్వేద శిబిరంలో 166 మందికి సేవలు

ఉంగుటూరు: భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లో ఆయుర్వేద వైద్యం ఒకటి అని ఉంగుటూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డా. నగేష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉంగుటూరు భీమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో 166 మందికి వైద్య సేవలను అందించామని పేర్కొన్నారు. గ్రామంలోని నాయకుల చొరవతో ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారని వివరించారు.

సమష్టి కృషితో దోమల నివారణ

ఉంగుటూరు: సమష్టి కృషితో దోమలు నివారించవచ్చునని మలేరియా సబ్ యూనిట్ పర్యవేక్షకుడు వైవీ లక్ష్మణరావు అన్నారు. శనివారం దొంతవరం పాట్టిపాడు గ్రామాల్లో దోమల నివారణపై ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి డ్రెయిన్ల వద్ద దోమల మందు పిచికారీ చేశారు. కార్యక్రమంలోఆరోగ్య విస్తరణ అధికారి కమతవరపు శ్రీనివాసరావు, గ్రామ ఆరోగ్య కార్యదర్శి విజయ పాల్గొన్నారు.

తల్లిని గాయపరచిన కొడుకుకు రిమాండ్

దెందులూరు: చల్లచింతలపూడిలో తల్లిని గాయపరిచిన ఘటనలో కొడుకు నల్లిబోయిన చక్రపాణిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై కె.స్వామి చెప్పారు. నిందితుడిని భీమడోలు కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు తెలిపారు.

పేదలకు కొల్లేరు మిగులు భూములు

ఏలూరు రూరల్ : కొల్లేరులో మిగులు భూములు పేదలకు పంచుతామని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి హామీ ఇచ్చారు. శనివారం ఏలూరు రూరల్ మండలం మొండికోడులో వైఎస్సార్ చేయూత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన భూముల రీ సర్వే కొల్లేరు గ్రామాల్లో సైతం చేపట్టామన్నారు. సర్వే పూర్తి కాగానే సుమారు 15 వేల ఎకరాల ప్రభుత్వ మిగులు భూములు వెలుగులోకొచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ భూములన్నీ కొల్లేరుపై ఆధారపడి జీవిస్తున్న భూమి లేని పేదలకు ఎకరం చొప్పున పంపిణీ చేస్తామన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిశీలనలో ఉందని తెలిపారు. కొల్లేరు ప్రజలు సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు. రానున్న ఎన్నికల్లో రెండోసారి వైఎస్సార్ సీపీకి విజయం చేకూర్చాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావాలని అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే పథకాలన్నీ ఆగిపోతాయన్నారు. ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు ప్రొఫెసర్ అని ఎమ్మెల్యే అన్నారు. 2014 ఎన్నికల్లో డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేస్తానని నమ్మించి, గద్దె ఎక్కిన తర్వాత మహిళలను అప్పుల ఊబిలోకి నెట్టేశారని గుర్తు చేశారు. రుణమాఫీ పేరుతో రైతాంగం వెన్ను విరిచారన్నారు. రానున్న ఎన్నికల్లో అధికారం కోసం మరోసారి కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేసేందుకు వస్తాడన్నారు. అధికారంలోకి వస్తే మరుక్షణం సంక్షేమ పథకాలు రద్దు చేస్తాడని హెచ్చరించారు. ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రూ.5 కోట్లు నుంచి రూ.6 కోట్లు అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. పథకాలతో అన్ని వర్గాల ప్రజలూ సంతోషంగా ఉన్నారని చెప్పా రు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి నూటికి 70 శాతం ఓట్లు పోలౌతాయన్నారు. పార్టీ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాద్ మాట్లాడుతూ అబ్బయ్యచౌదరి గెలిచిన నాటి నుంచి దెందులూరు నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని వివరించారు. టీడీపీ హయాంలో నాయకులు సృష్టించిన గొడవలు, కొట్లాట, సెటిల్‌మెంట్లతో ప్రజలు విసిగిపోయారని గుర్తుచేశారు. మరోసారి దెందులూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీనే గెలిపించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే 2,727 మంది మహిళలకు ప్రభుత్వం విడుదల చేసిన వైఎస్సార్ చేయూత నాలుగో విడత నగదు రూ.5.11 కోట్ల చెక్కును అందజేశారు. చాటపర్రు 1వ వార్డులో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. మొండికోడులో రూ.19 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ సెంటర్, ప్రహరీ, రూ.15.40 లక్షలతో వేసిన తాగునీటి పైప్‌లైన్, రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, రూ.7 లక్షలతో జంబోషెడ్డును ప్రారంభించారు. పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గుడిపూడి రఘు, వేజెళ్ల గోపాలకృష్ణంరాజు, వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్, డైరెక్టర్ మండల కొండలరావు, ఏపీఎం ప్రభావతి, బలే నాగప్రసాద్, బలే బలరామయ్య, రుక్మనంధ్, బలే నాగరాజు, వీరంకి పండు పాల్గొన్నారు.


మొండికోడులో అభివృద్ధి పనుల శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి

ఆకట్టుకున్న బైక్ ర్యాలీ

దెందులూరు: వచ్చే ఎన్నికల్లో పార్టీలో అన్ని విభాగాలు విజయానికి శ్రమించాలని అధికంగా యువత వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ అభ్యర్థికారుమూరి సునీల్ కుమార్, ఎమ్మెల్యే విజయానికి మరింత చొరవతో చూపాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు.శనివారం దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి నాని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పార్టీ శ్రేణులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జోగన్నపాలెం వంతెన దగ్గర నుండి ప్రారంభమై జంగారెడ్డిగూడెం రోడ్డులో మొండూరు గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. దెందులూరు జెడ్పీటీసీ సభ్యురాలు నిట్టా లీలానవకాంతం గంగరాజు, జోగన్నపాలెం సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు నిట్టా గాంధీ, మండల వైస్ ప్రెసిడెంట్ వేమూరి జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పని నేత సీఎం జగన్

పెదవేగి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి..సంక్షేమంలో «చెప్పారంటే...చెస్తారంతే» అన్న పదానికి నిలువెత్తు నిదర్శనమని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. పెదవేగి మండలం జానంపేట గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాల కార్యక్రమాల్లో అబ్బయ్యచౌదరి పాల్గొన్నారు. ముందుగా గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి స్థానిక సర్పంచ్ చల్లా చక్రధరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జానంపేట గ్రామంలోని శివాలయాన్ని సందర్శించి, శివుడిని దర్శించుకున్నారు. అనంతరం రూ.10 లక్షల వ్యయంతో గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామంలో పున:నిర్మించిన శ్రీ వేంకటేశ్వర భవన్ ను ప్రారంభించారు. భవన ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని, మహిళా ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో, దెందులూరు నియోజకవర్గంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, వైఎస్సార్ సీపీ విధానాలను ప్రజలకు తెలియజేసేందుకు గాను ఏర్పాటు చేసిన డిజిటల్ ప్రచార వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, మాజి ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, వైఎస్సార్ సీపీ మండలం అధ్యక్షులు జానంపేట బాబు , జెడ్పీటీసీ సభ్యురాలు నిట్టా లీలా నవకాంతం గంగరాజు, ఎంపీపీ బత్తుల రత్నకుమారి పాల్గొన్నారు.


మహిళా నాయకులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

వైఎస్సార్ సీపీ ఇంటింటి ప్రచారం

ఉంగుటూరు: రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఉంగుటూరులో వైఎస్సార్ సీపీను గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. కై కరం ,చేబ్రోలు, ఉంగుటూరు గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచారం జరిపారు. రెండోసారి ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలిస్తే పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలను అందిస్తారన్నారు. చేబ్రోలులో నిర్వహించిన ప్రచారంలో ఎంపీటీసీ సభ్యురాలు రాయి లక్ష్మి, పార్టీ గ్రామ అధ్యక్షుడు ముత్తాబుజ్జి, మంతిన లింగ, నందారపు అప్పలరాజు ,పెంటు సాహెబ్ ప్రచారం చేశారు. కై కరంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పుప్పాలగోపి, కొరిపల్లి శ్రీను, ఉప సర్పంచ్ గంజి మురళి, గ్రామపార్టీ అధ్యక్షుడు నక్కశ్రీను ప్రచారం చేశారు. ఉంగుటూరులో ఎంపీటీసీ సభ్యుడే పెనుగొండబాలకృష్ణ, సందకరాం బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పత్తిపాటి దుర్గం, రంగు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు ప్రచారం చేశారు.


కైకరంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

నిడమర్రులో..

నిడమర్రు: మీ కుటుంబానికి మంచి జరిగిందనే నమ్మితే జగనన్నను రెండోసారి సీఎంను చేయాలనిని నిడమర్రు మండల వైసీపీ బాధ్యులు పుప్పాల కన్నబాబు కోరారు. శనివారం బువ్వనపల్లిలో కన్నబాబు తోపాటు క్రొవ్విడి, దేవరగోపవరం గ్రామాల వైఎస్సార్ సీపీ పరిశీలకులు బేతు నాని, అల్లాడి అబ్బులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బువ్వనపల్లిలో మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, స్టేట్‌యూత్ సెక్రటరీ సంకు నాగశేషు, పార్టీ అధ్యక్షులు కాన్వెంట్ శ్రీను, నండూరి సత్తిబాబు, గుణ్ణం శివ, అరుగుల నాగేశ్వరరావు, క్రొవ్విడిలో ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, ధనుకొండ సత్యనారాయణ, వాకుమూడి అప్పారావు, దేవరగోపవరంలో మాజీ సర్పంచ్ తుమ్మూరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


బువ్వనపల్లి గాంధీ నగరంలో ఓటర్లను కలసి మద్దతు కోరుతున్న పుప్పాల కన్నబాబు

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన


ఎన్‌ఎంఎంఎస్ ఉపకార వేతనాలు సాధించిన ముప్పర్తిపాడు యూపీ పాఠశాల విద్యార్థులు

గణపవరం: తగిన ప్రోత్సాహం అందిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని గణపవరం-1, 2 ఎంఈవోలు పుచ్చల శేషు, గొర్రెల బాలయ్య అన్నారు. గణపవరం మండలం ముప్పర్తిపాడు యూపీ పాఠశాల, నెం.1 పాఠశాలల వార్షికోత్సవాలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతీ ఏటా దేశవ్యాప్తంగా నిర్వహించే నేషనల్ మెరిట్‌కమ్ మీన్స్ పోటీపరీక్షలలో దశాబ్ద కాలంగా ముప్పర్తిపాడు ప్రభుత్వ పాఠశాలనుంచి 25 మంది పేద విద్యార్థులు ఉపకార వేతనాలకు ఎంపిక కావడం సాధారణ విషయం కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు అంకిత భావంతో చేస్తున్న కృషే దీనికి కారణమని ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న మాజీసర్పంచ్ అల్లూరి బదరీనారాయణ కుటుంబాన్ని వారు అభినందించారు. ఈసందర్భంగా పాఠశాలనుంచి దశాబ్దకాలంలో ఎన్‌ఎంఎంఎస్ ఉపకార వేతనాలకు ఎంపికైన 25 మంది విద్యార్థులకు జ్ఞాపికలు అందించి సత్కరించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన జి.నాగేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులను సర్పంచ్ కర్రి రాధాలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు పిల్లి సంతోషం, వైఎస్సార్ సీపీనాయకుడు శ్రీనివాసరెడ్డి తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మోటారు ఏర్పాటు

దెందులూరు: పోతునూరు శివారు ఉండ్రాజవరం గ్రామంలో మంచినీటి చెరువులో ఉన్న మురుగు నీరు బయటకు తోడటానికి శనివారం మోటారును ఏర్పాటు చేశామని గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్ అన్నారు. అనంతరం ఉండ్రాజవరం గ్రామంలో శ్మశానంలో పిండప్రదానం చేయడానికి ఉన్న చెరువును తవ్వి ఆధునికీకరించామని, దీనివల్ల ఉండ్రాజవరం గ్రామంలో అంత్యక్రియలు తదనంతరం పరిస్థితులకు ఇకపై ఇబ్బందులు ఉండవన్నారు. సర్పంచ్ వెంట సున్నా నరేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి సున్నా ఫణి పాల్గొన్నారు.


ఉండ్రాజవరంలో మోటారును పరిశీలిస్తున్న సర్పంచ్ బోదుల స్వరూప్

నిధుల దుర్వినియోగంపై వెరిఫికేషన్

దెందులూరు: దెందులూరు గ్రామ పంచాయితీలో కోటి రూపాయలకుపైగా జరిగిన నిధుల దుర్వినియోగానికి సంబంధించి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు వచ్చే వారం జంగారెడ్డిగూడెం డీఎల్‌పీఓ కార్యాలయంలో రెండో సారి వెరిఫికేషన్ జరుగుతుందని జంగారెడ్డిగూడెం డీఎల్‌పీఓ తెలిపారు. వెరిఫికేషన్‌కు సర్పంచ్ తోట ఏసమ్మ, ప్రస్తుత కార్యదర్శి, గతంలో పనిచేసిన గ్రామ కార్యదర్శిని రికార్డులతో హాజరుకావాలని ఆదేశించామన్నారు. నిధుల దుర్వినియోగం అంశంలో సర్పంచ్ చెక్ పవర్‌న జిల్లా పంచాయితీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ రద్దు చేసిన సంగతి విధితమే.

దాత సుబ్బరాజు సేవలు ఆదర్శం

గణపవరం: గణపవరం పరిసర ప్రాంతాలలో ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల నిర్వహణకు సాగిరాజు సుబ్బరాజు, వరలక్ష్మి దంపతులు చేస్తున్న సహకారం ఆదర్శనీయమని లయన్స్ జిల్లా మాజీ వైస్ గవర్నర్ దెందుకూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం గణపవరం సువర్ణేశ్వర స్వామి వారి ఆలయం వద్ద శివరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా సుబ్బరాజు సహకారంతో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా శివాలయం వద్ద ఏటా అన్నసమారాధన, సరిపల్లె వేద పాఠశాలలో వేద సభ నిర్వహణతో పాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు సుబ్బరాజు దంపతులు చేస్తున్న సహకారం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా హ్యాండ్‌లూమ్స్ మాజీ డైరెక్టర్ నంద్యాల రామలింగరాజు, దెందుకూరి సాయిరాజు, దెందుకూరి సుశీల తదితరులు పాల్గొన్నారు.


అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు


పదోతరగతి విద్యార్థులకు సూచనలిస్తున్న ఎంఈవో కె.రాంబాబు

నిడమర్రు: పదోతరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలంటే కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని నిడమర్రు ఎంఈవో-2 కె.రాంబాబు అన్నారు. శనివారం నిడమర్రు మండలం బావాయిపాలెం ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఆయన పలు సూచనలు ఇచ్చారు. పదోతరగతి విద్యార్థి జీవితంలో కీలకమైనదని, ఇక్కడి నుంచే జీవిత గమ్యానికి మార్గం నిర్దేశించుకునే అవకాశం ఉంటుందన్నారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించడానికి విద్యార్థులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ఒకరితో పోల్చుకోవడం, ఇంట్లో వాళ్లు చెప్పారని కాకుండా మీకిష్టమైన విభాగాలనే ఎంచుకోవాలన్నారు. పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు సమయం సమీపిస్తున్నందు ప్రతి నిమిషం విలువైనదిగా భావించి మంచి మార్కుల సాధనకు ప్రయత్నించాలని సూచించారు. హెచ్‌ఎం కె.హరనాథ్, ఉపాధ్యాయులు కె.కృష్ణ కుమార్, కె.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.